


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 09-10-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 25 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు

### అగ్రి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రగతిపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: అగ్రి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రగతిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రైతులకు మంచి ధర అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లలో పోటీని పెంచేలా చూడాలి, దీనివల్ల రైతులకు మంచి ధర వస్తుంది. ధరల విషయంలో రైతులకు ఎక్కడ నిరాశాజనక పరిస్థితులు ఉన్నా వెంటనే మార్కెట్లో జోక్యం చేసుకోవాలి, ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకునే చర్యలను దూకుడుగా చేపట్టాలి

ఏ ఒక్క రైతుకు ఇబ్బంది రాకుండా చూడాలన్న సీఎం, అలాగే ఆర్బీకేల పనితీరును దేశవ్యాప్తంగా కొనియాడుతున్నారు నాణ్యత ఉన్న ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు రైతులకు మంచి ధరలకే లభిస్తున్నాయి. బయట మార్కెట్లో డీలర్ అమ్మే రేట్లకన్నా తక్కువ రేట్లకే లభిస్తున్నాయి

**రేట్లలో మోసం లేదు, క్వాలిటీలో మోసం లేదు :**

దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నా.. రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటున్నాం. ఆర్బీకేల్లో రైతులు ఆర్డర్లను ప్లేస్‌చేయగానే వాటిని వారికి అందించేలా చర్యలు తీసుకోవాలన్న, అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకున్నాం. దీంట్లో భాగంగా పొటాష్‌ను కూడా తెప్పించుకున్నాం. ఇలాంటి ఆర్బీకేలపై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ఆర్బీకేల ద్వారా ఎమ్మార్పీ ధరలకే నాణ్యమైన సీడ్, ఫీడ్, ఎరువులు రైతులకు అందుబాటులోకి రావడం వారికి ఇష్టం లేనట్టుంది. అధిక ధరల్లో రైతులు చిక్కుకోవాలని, ఎరువులకోసం, విత్తనాల కోసం అప్పులు చేసి వడ్డీలు మీద వడ్డీలు చెల్లించే పరిస్థితులే కొనసాగాలన్నది వారి ఉద్దేశంగా కనిపిస్తోంది: ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్టవేస్తూ ఆర్బీకేలను తీసుకురావడం, వాటి ద్వారా రైతుల ముంగిటకే సేవలు అందించడం వారికి నచ్చడం లేదు

**సబ్ డీలర్లుగా ఆర్బీకేలు...**

మరో అడుగు ముందుకేసి ఆర్బీకేలను సబ్‌డీలర్లుగా మార్పు చేస్తున్నామన్న అధికారులు వచ్చే రబీ సీజన్‌నుంచి ఇది అమల్లోకి వస్తోందన్న అధికారులు రైతులకు మరింత మేలు జరుగుతుందన్న అధికారులు, వరి అధికంగా సాగవుతున్న ప్రాంతాల్లో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్న

**బోర్ల కింద వరిని సాగుచేసే చోట ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి :** మిల్లెట్స్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగును ప్రోత్సహించాలన్న ప్రత్యామ్నాయ పంటలను సాగుచేసే రైతులకు ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలి : సీఎం

తద్వారా రైతులకు అండగా నిలబడగలుగుతామన్న 33 చోట్ల సీడ్ కమ్ మిల్లెట్ ప్రాససింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపిన అధికారులు, ఈ డిసెంబరు నాటికి 20 యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్న అధికారులు 33 యూనిట్లను మార్చి 2022 కల్లా పూర్తి చేయడానికి లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్న అధికారులు, వచ్చే ఖరీఫ్‌నాటికి పూర్తిగా అందుబాటులోకి వస్తాయన్న అధికారులు బీఎంసీల నిర్మాణంపై వివరాలు అందించిన అధికారులు ప్రాధాన్యతా క్రమంలో గుర్తించిన బీఎంసీలను డిసెంబర్ నాటికి పూర్తిచేస్తామన్న అధికారులు జగనన్న పాలవెల్లువ కార్యక్రమం చేపట్టిన జిల్లాల్లో పాల సేకరణ అంతకంతకూ పెరుగుతోందన్న అధికారులుఈ సమీక్షా సమావేశానికి వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాల కొండయ్య, వ్యవసాయ మార్కెటింగ్ ముఖ్య కార్యదర్శి వై మధుసూధన్‌రెడ్డి, పుడ్ ప్రాససింగ్,

తరువాయి 2లో..

## ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి



ఓస్లో: ఏటా ప్రపంచంలో శాంతి నెలకొల్పేందుకు వ్యక్తులు, సంస్థలు చేసిన కృషికి ప్రతిఫలంగా ప్రకటించే నోబెల్ శాంతి పురస్కారానికి ఈ ఏడాది(2021) మరియా రెస్సా, దిమిత్రి మరటోవ్ కు ఎంపిక య్యారు. నార్వేజియన్ నోబెల్ కమిటీ నేడు శాంతి పురస్కారం విజేతను ప్రకటించింది. ప్రజాస్వామ్యానికి మూలమైన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పరిరక్షణ కోసం చేసిన కృషికి గానూ వీరిని ఈ విశిష్ట పురస్కారానికి ఎంపిక చేసినట్లు నోబెల్ కమిటీ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం, మీడియా స్వేచ్ఛ పరంగా తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం వీరు ధైర్యంగా పోరాడుతున్నారని నోబెల్ కమిటీ కమిటీ ఈ సందర్భంగా ప్రశంసించింది. దిమిత్రి మరటోవ్ ఒక రష్యన్ జర్నలిస్ట్, నోవాయా గజెటా వార్తాపత్రిక ఎడిటర్-ఇన్-చీఫ్. 24 ఏళ్ల పాటు ఆ పత్రిక ఎడిటర్‌గా చేశారు. ఈ పత్రికను ప్రారంభించినప్పటి నుంచి రష్యా దేశంలో పేరుకుపోయిన అవినీతి, విధానపరమైన హింస, చట్ట వ్యతిరేక అరెస్టులు, ఎన్నికల్లో మోసాలు వంటి ఎన్నో సంచలనాత్మక కథనాలు ప్రచురించారు. దీంతో అతని మీద అనేక దాడులు చేయడమే

తరువాయి 2లో..

## హంసవాహనంపై విహరించిన శ్రీనివాసుడు



తిరుమల: తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు రాత్రి స్వామివారు హంస వాహనంపై దర్శనమిచ్చారు. వాహన సేవను శ్రీవారి ఆలయంలోని కల్యాణ మండపంలో అర్చకులు కొలువుదీర్చారు. సరస్వతీమూర్తి అలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో 14 వాహనాలపై శ్రీనివాసుడి దర్శన భాగ్యం భక్తులకు కలగనుంది. ఈ ఉదయం స్వామివారికి చిన్నశేష వాహనసేవ జరిగింది. మురళీకృష్ణుడి అలంకారంలో స్వామివారు చిన్నశేష వాహనంపై కొలువుదీరారు. కొవిడ్ నిబంధనల మేరకు ఉత్సవాలను ఆలయానికే పరిమితం చేశారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### మంత్రి పేర్ని నాని



కృష్ణా జిల్లా: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్ని నాని అన్నారు. గన్నవరంలో 30 లక్షల వ్యయంతో నిర్మించిన మత్స్య సహకార నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. గుజరాత్‌లో డ్రగ్స్ కేసుల్ని ఏపీకి అంటగట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. దసరాకు 4వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని మంత్రి వెల్లడించారు. అధిక ధరలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఫిర్యాదుల కోసం త్వరలో ప్రత్యేక వాట్సాప్ నెంబర్ అందుటులోకి తీసుకు వస్తామన్నారు.

ఆన్ లైన్ టిక్కెట్‌లపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా పెట్టామని మంత్రి పేర్ని నాని తెలిపారు.

## యథాతథ స్థితి వైపే ఆర్‌బీఐ మొగ్గు..!



ముంబయి: ఆర్‌బీఐ మరోసారి కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచడం వైపే మొగ్గుచూపింది. దీంతో రెపోరేటు 4 శాతంగా.. రివర్స్ రెపోరేటు 3.35 శాతంగా కొనసాగనున్నాయి. ఇలా వడ్డీరేట్లను మార్చకపోవడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజం, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతున్న సంకేతాలు ఉన్నప్పటికీ.. ఆర్‌బీఐ మరోసారి సర్దుబాటు వైఖరి వైపే మొగ్గుచూపింది. కరోనాతో ప్రభావితమైన ఆర్థిక వ్యవస్థకు అండగా నిలిచేందుకు చివరిసారి ఆర్‌బీఐ రెపోరేటును మే 2020లో 4 శాతానికి కుదించింది. నాటి నుంచి యథాయథ స్థితిని కొనసాగిస్తూ వస్తోంది.

ద్రవ్యోల్బణాన్ని కట్టడిలో ఉంచడానికే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్‌బీఐ పేర్కొంది. అక్టోబరు 6న ప్రారంభమైన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) నిర్ణయాలను శుక్రవారం

తరువాయి 2లో..

## బాధ్యతలు స్వీకరించిన జెడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర

**హాజరైన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు గొల్ల బాబూరావు, అధీప్‌రాజ్, గైర్హాజరైన కో-ఆప్షన్ సభ్యులు**



విశాఖపట్నం : విశాఖ జెడ్పీ చైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. అనంతరం ఆమె తన ఛాంబర్ లోని కుర్చీలో కూచుని తొలి ఫైల్ పై సంతకం చేశారు. ఇటీవలే ఆమె చైర్ పర్సన్‌గా ఎన్నికైన విషయం విదితమే. అయితే ముహూర్తం మేరకు శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, పెందుర్తి శాసన సభ్యులు అదీప్ రాజ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తది తరులు హాజరై పుష్ప గుచ్చాలతో సుభద్ర సహా పాలకవర్గ సభ్యుల్ని అభినందించారు. జిల్లాను అన్ని రంగాల్లో పరుగులు పెట్టించాలని ఆకాంక్షించారు. జెడ్పీ సీఈవో నాగార్జున సాగర్, అధికారులు, సిబ్బంది సుభద్రను మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందించారు.

## ఎక్కడా ఎరువుల కొరత లేదు

### ప్రభుత్వ పనితీరుపై పచ్చ పత్రికల తప్పుడు ప్రచారం

### రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుపై దేశవ్యాప్తంగా ప్రశంసలు

### మంత్రి కురసాల కన్నబాబు



అమరావతి: వ్యవసాయ మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షించారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రైతు భరోసా కేంద్రాల బలోపేతంపై సీఎం పలు ఆదేశాలిచ్చారన్నారు. ప్రభుత్వ పనితీరుపై పచ్చ పత్రికలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుపై దేశవ్యాప్తంగా

తరువాయి 2లో..




## పేదలకు భారం కాకుండా ఒక్క రూపాయికే టిడ్కో ఇల్లు



నెల్లూరు: భగత్‌సింగ్ నగర్‌లో టిడ్కో ఇళ్లను మంత్రులు బొత్స సత్యనారాయణ, అనిల్‌కుమార్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు.1000 మంది లబ్ధిదారులకు ఇంటి తాళాలను మంత్రులు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో 2,62,000 టిడ్కో ఇళ్లు సిద్ధం చేశామని తెలిపారు.

18 నెలల్లో అన్ని చోట్లా టిడ్కో ఇళ్లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పేదలపై భారం వేయాలని చూసిందని.. పేదలకు భారం కాకుండా ఒక్క రూపాయికే టిడ్కో ఇళ్లు అందిస్తున్నామని మంత్రి బొత్స అన్నారు. సీఎం జగన్ పాలనాదక్షతకు టిడ్కో ఇళ్ల ఏర్పాటు నిదర్శనమన్నారు.

**గత ప్రభుత్వం మోసం చేసింది: మంత్రి అనిల్ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్**

తరువాయి 2లో..

# క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందించాలి

**- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**

**- జెడ్పి వైఎస్ చైర్ పర్సన్ గా పాలిన శ్రావణి,వజ్రపుకొత్తూరు ఎంపిపిగా నీలవేణి, వైఎస్ ఎంపిపి గా వంక రాజు పదవీ బాధ్యతలు**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**




పలాస : ప్రజా క్షేత్రంలో క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం వజ్రపుకొత్తూరు జెడ్పిటిసి, జెడ్పి వైఎస్ చైర్ పర్సన్ గా పాలిన శ్రావణి, మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఉప్పరపల్లి నీలవేణి, వైఎస్ ఎంపిపి గా వంక రాజు లు పధవీ బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా వజ్రపుకొత్తూరు మండల పరిషత్ కార్యక్రమంలో సమావేశం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు రాజకీయంగా,సామాజికంగా, ఆర్ధికంగా అభివృద్ధి చెందేలా ఉండేందుకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించి వాటిని అమలు చేసే ఏకైక ముఖ్యమంత్రి అని తెలిపారు. పలాస నియోజకవర్గం అంటే జగన్మోహన్ రెడ్డి అత్యంత ఇష్టం అని అందుకే అత్యధికంగా నిధులు కేటాయించి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ గా వజ్రపుకొత్తూరు మండలం నుండి జెడ్పిటిసి గా ఎన్నికైన పాలిన శ్రావణి ని ఎన్నుకోవడం చూస్తే పలాస నియోజకవర్గంకు ప్రముఖ స్థానం అందిస్తున్నారని అందుకే సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం పని చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిందని మిగిలిన కాలం ఎన్నికల దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో రోడ్లు, సచివాలయాలు నిర్మాణం పూర్తి స్థాయిగా జరుగేందుకు ప్రభుత్వం నిధుల సమకూర్చుతుందని అన్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో పాటు ఇతర నిధులతో ప్రతి గ్రామం సమూలంగా అభివృద్ధి జరిగేలా స్థానిక సంస్థల ప్రతినిధులు, సర్పంచ్ చొరవ చూపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి, జెడ్పి వైఎస్ చైర్మన్ పాలిన శ్రావణి, వైఎస్ ఎంపిపి వంక రాజు, వజ్రపుకొత్తూరు మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు,వైసిపి సీనియర్ నేత హనుమంతు వెంకటరావు మాష్టారు, వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరి,కో ఆప్షన్ సభ్యులు మరడ భాస్కర రావు, పాలిన శ్రీనివాసరావు, ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ తోపాటు పలువురు నాయకులు, మండల స్థాయి అధికారులు పలువురు పాల్గొన్నారు.

## విభాగాల పరిశీలన

### రెక్టార్ ఆచార్య కె.సమత



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను రెక్టార్ ఆచార్య కె.సమత సందర్శించారు. శుక్రవారం ఉదయం విభాగాలను పరిశీలించి, విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టికలు, తరగతులు జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. విభాగాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కోవిడ్ నిబంధనలు అమలు చేస్తూ తరగతుల నిర్వహణ జరగాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. రెక్టార్ వెంట ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కార్మర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రురల్ ఎంఆర్ఓ గా రామారావు బాధ్యతలు



మధురవాడ : విశాఖ రురల్ తాసీల్దార్ గా ఎల్ రామారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. భూతగాదాల కారణంగా గత ఎంఆర్ఓ నరసింహమూర్తిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే కాగా అయన స్థానంలోకి వచ్చారు. ఈయన గతంలో విజయనగరం జిల్లా ఎస్ కోట లో పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ భూ రికార్డుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని అక్రమదారుల పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## 76వ వార్డులో వైభవంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



గాజువాక : శ్రీ గణేష్ దుర్గ యూత్ ఆధ్వర్యంలో 76వ వార్డు బాబు జగజీవన్ రామ్ కాలనీలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకులు కరణం రెడ్డి నర్సింగరావు శుక్రవారం పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు అందరూ కలిసి ప్రతి ఏడాది ఈ ప్రాంతంలో దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

పూజా కార్యక్రమాలతో పాటు అన్నసమారాధన,పిల్లలకు ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్య క్రమంలో పూజా కమిటీ సభ్యులు కాకినాడ పెంటారావు, ములకలపల్లి ఈశ్వరరావు, నూకరాజు, రమణ, మహేష్, తేజ, వంశీ, సుందరం, క్రాంతి, రాకేష్ తది తరులు పాల్గొన్నారు.

## బాలాత్రిపురసుందరి దేవిగా చంద్రంపాలెం దుర్గాలమ్మ



మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు పై వెలసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రులు సందర్భంగా శుక్రవారం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి కి అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకములు చేసి బాలాత్రిపురసుందరి దేవిగా అలంకరించి సహస్ర పుష్పార్చన అనంతరం సూర్య నమస్కారాలు, సహస్ర కుంకుమార్చనలు జరిపి హెూమం నిర్వహించారు, కోవిడ్ నిబంధనలు అనుసరిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు, అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు యస్.యన్.మూర్తి, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, దుక్క వరం, పిల్లా వెంకటరమణ, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, మానం వెంకటరావు, పి.వి.రమణమూర్తి, సామిరెడ్డి రాంబాబు, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాని కార్ వాష్ సెంటర్ ను ప్రారంభించిన శ్రావణ్ కుమార్



మధురవాడ : స్వయం ఉపాధి తో సమాజంలో మంచి గుర్తింపుతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించిగలమని శ్రావణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. మహా విశాఖ పరిధి 6 వార్డు రేవల్ల పాలెం లో శుక్రవారం స్థానిక వైసీపీ నేతలతో కలిసి అయన నాని కార్ వాష్ సెంటర్ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వయం ఉపాధితో ఈరోజు యువత దూసుకుపోతుందని, రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి వారికి అండగా ఉంటూ అనేక రాయితీలు అందిస్తూ వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు, యువత కూడా కొత్త టెక్నాలజీ లతో నూతన ఒరవడిని సృష్టిస్తున్నారని, దేశ పురోగతి లో ప్రత్యేక స్థానం సంపాదిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి సుజాత సత్యనారాయణ, E.N.S.చంద్రరావు, బొట్ట అప్పలరాజు, పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ పిల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు

పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఏపీడీడీసీఎఫ్ లిమిటెడ్ ఎండీ ఎ బాబు, వ్యవసాయశాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిషనర్ పి ఎస్ ప్రద్యుమ్న, మత్స్యశాఖ కమిషనర్ కె కన్నబాబు, ఉద్యానవనశాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ ఎస్ శ్రీధర్, సీడ్స్ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ జి శేఖర్ బాబు, మారిటైం బోర్డు సీఈఓ కె మురళీధరన్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## యథాతథ స్థితి వైపే ఆర్‌బీఐ మొగ్గు..!

గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు.

**గవర్నర్ ప్రసంగంలోకి కీలకాంశాలు..**

పెట్టుబడుల్లో కూడా స్పష్టమైన పునరుద్ధరణ సంకేతాలు కనిపిస్తున్నాయి. గిరాకీ సైతం పుంజుకుంటోంది. పండగ సీజన్‌లో పట్టణ ప్రాంతాల్లో గిరాకీ మరింత వేగంగా ఊపందుకుంటుందని భావిస్తున్నాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సర వృద్ధిరేటు 9.5 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. 2023 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటును 17.1 శాతంగా నిర్దేశించుకుంది. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఉన్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. కీలక ద్రవ్యోల్బణం లక్షిత పరిధిలోనే ఉందన్నారు. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాల కంటే తక్కువగానే ఉందని పేర్కొన్నారు. చివరి ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నాటితో పోలిస్తే ఆర్థికంగా భారత్ ప్రస్తుతం మెరుగైన స్థాయిలో ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. క్యాపిటల్ గూడ్స్‌కి గిరాకీ పుంజుకోవడం ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణను సూచిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సర రిటైల్ ద్రవ్యోల్బణ లక్ష్యాన్ని 5.7 శాతం నుంచి 5.3 శాతానికి ఆర్‌బీఐ సవరించింది. జులై-సెప్టెంబరులో అంచనాల కంటే తక్కువగా నమోదు కావడం గమనార్హం. అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక లక్ష్యాన్ని సైతం 5.3 శాతం నుంచి 4.5 శాతానికి కుదించారు. రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి నేపథ్యంలో వచ్చే నెల ఆహార ద్రవ్యోల్బణం స్థిరంగా ఉండనుంది. వృద్ధికి సరిపడా ద్రవ్య లభ్యతకు ఆర్‌బీఐ హామీ. ఐఎంపీఎస్ పరిమితిని రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంపు. దేశవ్యాప్తంగా ఆఫ్‌లైన్ విధానంలో రిటైల్ డిజిటల్ పేమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆర్‌బీఐ ప్రతిపాదన. ఎన్‌బీఎఫ్‌సీల్లో పెద్ద కష్టమర్ల ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత అంబుడ్స్‌మన్ ఏర్పాటు.

## ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి

బెదిరింపులు కూడా వచ్చాయి. పత్రికా స్వేచ్ఛను రక్షించడంలో చూపించిన ధైర్యసాహసాలకు మురాటోవ్ కు 2007లో సీపీజె అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ అవార్డును గెలుచుకున్నాడు. మరియా రెస్సా ఫిలిప్పినో-అమెరికన్ జర్నలిస్ట్. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం కోసం 2012లో ఆమె 'రాప్లర్' పేరుతో ఓ డిజిటల్ మీడియా కంపెనీని స్థాపించారు. ఓ జర్నలిస్టుగా, రాప్లర్ సీఈవోగా రెసా.. ఎన్నో సంచలనాత్మక కథనాలను ధైర్యంగా ప్రచురించారు. అధికార పరంగా ఒత్తిళ్లు ఎదుర్కొంటూనే.. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం పోరాడుతూ వస్తున్నారు. ఆగ్నేయ ఆసియాలో సీఎన్ఎన్ పరిశోధనాత్మక రిపోర్టర్ గా దాదాపు రెండు దశాబ్దాలు పనిచేశారు.

## పేదలకు భారం కాకుండా ఒక్క రూపాయికే టిడ్కో ఇల్లు

మాట్లాడుతూ, గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను అసంపూర్తిగా వదిలేసిందన్నారు. గత ప్రభుత్వం పేదల వద్ద డబ్బు కట్టించుకుని మోసం చేసిందన్నారు. పేదలపై భారం పడకూడదనే రూ.7వేల కోట్లను ప్రభుత్వం భరిస్తోందని మంత్రి అనిల్ అన్నారు.

## ఎక్కడా ఎరువుల కొరతలేదు

ప్రశంసలు వస్తున్నాయన్నారు. దళారీలను అరికట్టడానికే భరోసా కేంద్రాలు తీసుకొచ్చామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ప్రథమ లక్ష్యమని తెలిపారు. ఎక్కడా ఎరువుల కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి రైతు భరోసా కేంద్రం.. సబ్ డీలర్‌గా ఉంటుందన్నారు. రైతులను ఆదుకునేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు.

## టాటా సన్స్‌దే ఎయిరిండియా




దిల్లీ: ఎయిర్ ఇండియా సంస్థ టాటా సన్స్ పరమైంది. పెట్టుబడుల ఉపసంహారణలో భాగంగా ఎయిర్ ఇండియాను కేంద్రం అమ్మకానికి పెట్టగా స్పైస్ జెట్‌తో పాటు ఎయిర్ ఇండియా కూడా బిడ్‌ను దాఖలు చేసింది. రెండు బిడ్లను పరిశీలించిన కేంద్ర మంత్రుల బృందం చివరకు టాటా సన్స్‌కే మొగ్గు చూపింది. ఎయిర్ ఇండియాను సొంతం చేసుకునేందుకు టాటా సన్స్ రూ. 18,000 కోట్లను వెచ్చించనుంది. ఈ మేరకు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్?) కార్యదర్శి తహిన్, కాంత పాండే అధికారికంగా ప్రకటించారు. 1946లో టాటా సన్స్ ఏవియేషన్ విభాగం ఎయిరిండియాగా లిస్టయ్యింది.

1948లో యూరప్‌కు విమాన సేవలతో ఎయిరిండియా ఇంటర్నేషనల్ ఏర్పాటైంది. దేశీయంగా ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యానికి ఈ ఇంటర్నేషనల్ సర్వీసే నాంది.

అప్పట్లో ఈ సంస్థలో ప్రభుత్వానికి 49 శాతం, టాటాలకు 25 శాతం, మిగతా వాటా పబ్లిక్ దగ్గర ఉండేది. 1953లో ఎయిరిండియాను కేంద్రం జాతీయం చేసింది.

1990లు, 2000ల దాకా ఎయిరిండియా ఆధిపత్యం కొ నసాగినా ఆ తర్వాత ప్రైవేట్ సంస్థలు కూడా రంగంలోకి దిగడం మొదలయ్యాక క్రమంగా ప్రాభవం తగ్గడం మొదలైంది.

**2017 నుంచి అమ్మకానికి**

ఎయిరిండియా 2007 నుంచి నష్టాల్లోనే కొనసాగుతోంది. భారీ రుణభారంలో కూరుకుపోయిన ఎయిరిండియాను ప్రైవేటీకరించేందుకు 2017 నుంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అప్పట్లో కంపెనీని కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో.. కేంద్రం గతేడాది అక్టోబర్‌లో ఆసక్తి వ్యక్తీకరణ పత్రాల (ఈవోఐ) నిబంధనలను సడలించింది.

**పోటీలో ఇద్దరు**

ఎయిర్ ఇండియా కొనుగోలుకు ఆసక్తి ఉన్న కంపెనీలు బిడ్ దాఖలు చేసేందుకు రెండోసారి కేంద్రం బిడ్లను ఆహ్వానించింది. 2021 సెప్టెంబరు 15 చివరి తేదీగా నిర్ణయించింది. ఈసారి టాటా సన్స్‌తో పాటు స్పైస్ జెట్ సంస్థలు బిడ్లు దాఖలు చేశాయి. ఇందులో టాటా సన్స్ అత్యధికంగా రూ. 18,000 కోట్లతో బిడ్ సమర్పించింది.

**68 ఏళ్ల తర్వాత**

ఎయిరిండియా ప్రస్థానం .. 1932లో టాటా ఎయిర్‌లైన్స్ గా ప్రారంభమైంది. జహంగీర్ రతన్‌జీ దాదాభాయ్ (జేఆర్‌డీ) దీన్ని నెలకొల్పారు. తొలినాళ్లలో దీన్ని బాంబే, కరాచీ మధ్య పోస్టల్ సర్వీసులకు ఉపయోగించారు. ఆ తర్వాత ప్రయాణికులకు విమాన సర్వీసులను ప్రారంభించాక కంపెనీ చాలా వేగంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. స్వాతంత్రం వచ్చాక భారత ప్రభుత్వం దీన్ని స్వాధీనం చేసుకుంది. ఎయిర్ ఇండియాకు చెందిన మహారాజా మస్కట్‌తో ఎంతో ప్రాచుర్యం పొందింది. 2007 వరకు లాభాలో ఉన్న సంస్థ ఆ తర్వాత నష్టాలకే కేరాఫ్ అడ్రస్‌గా మారింది. దీంతో అమ్మేయాలని కేంద్రం నిర్ణయించింది.

## టీడీపీ నూతన పార్టీ కార్యాలయంను ప్రారంభించిన

### గీతం కళాశాల అధినేత ఎం.భరత్, టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులు





భీమునిపట్నం : భీమిలీ నియోజకవర్గం టీడీపీ నూతన పార్టీ కార్యాలయం స్థానిక చిన్న బజార్ లో శుక్రవారం మాజీ శాసన సభ్యులు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్, గీతం కళాశాల అధినేత ఎం. భరత్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీముని పట్నంలో టీడీపీపార్టీ కార్యాలయం లేకపోవడం టీడీపీ సమావేశాలకు ఇబ్బందులు కలిగివనీ ఇపుడు అలాంటి ఇబ్బందులు వుండవని అన్నారు. గీతం కళాశాల అధినేత ఎం.భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేకానీ, ఇబ్బందులు పెట్టకూడదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు చెప్పాడు తున్నామని చెప్పి రాష్ట్రంను అప్పులలో ఉంచిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలకు అలవాటు పడిన ప్రజలు బద్ధకస్తూలుగా తయారువుతారని అన్నారు. కష్టపడి పనిచేయడం ప్రతి వారు అలవాటు చేసుకోవాలన్నారు. భీమిలీ నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు అధ్యక్షతన జరిగిన సభలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి మండల టిడిపి అధ్యక్షుడు డి.ఏ.ఎన్.రాజు, సరగడ అప్పారావు, చిలకా నర్సింగరావు, పిట్టా సురేష్, కోరాడ రమణ, చురకల రమణ,కనకల అప్పల నాయుడు, మాజీ ఎం. పి. పి. చెన్న వరలక్ష్మి, పిల్లా రాజేష్, సత్యా, కాసరపుఎల్లాజీ, వియ్యపు పోతురాజు, దౌలపల్లి.హరీష్, వివిధ వార్డు కార్పొరేటర్స్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 35వవార్డు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సంపూర్ణ పోషణ పౌష్టికాహారం అందజేసిన మన వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : రాష్ట్రం సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని 35వవార్డు అంగన్వాడి కేంద్రం లో శుక్రవారం మన 35వ వార్డులో గర్భిణులు కి ప్రసాద్ గార్డెన్స్ అంగన్వాడి కేంద్రం లో వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు చేతులు మీదుగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పౌష్టి కాహారం అందించారు. అలాగే పిల్లలు పౌష్టికాహారం, జగన్ అన్న గోరు ముద్ద అందుతుందా, లేదా అని అడిగి మరీ తెలుసు కున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అన్ని వర్గాల పిల్లల కు మన ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి మేనమామ లాంటి వారు అని, ఈ విధంగా పారదర్శకంగా పరిపాలన 75 సం॥ల ప్రజా స్వామ్యంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో సుభిక్ష పరిపాలనా చేస్తున్నారు అని చెప్పారు. తల్లిదండ్రుల అందరూ కూడా చాల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, 35వ వార్డు వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన తెగలను ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించడాన్ని నిరసిస్తూ గిరిజన సంఘం గుత్తులపుట్టు సచివాలయం వద్ద ధర్నా...



పాడేరు : గిరిజన తెగల మధ్య విభేదాలు రేపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ప్రభుత్వ వెబ్ సైట్ లో గిరిజన తెగలను తొలగించడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండలంలోని గుత్తులపుట్టు సచివాలయం వద్ద గిరిజన సంఘం ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ మొన్న గిరిజన తెగ వాల్మీకిని ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించారని నేడు భగత కులాన్ని జగనన్న తోడు వెబ్ సైట్ లో తొలగించారని ఇది రాష్ట్ర ప్రభుత్వం కుట్రేనని ఆరోపించారు. దీనికి బాధ్యులైన వారిపై ఎస్టీ ,ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు జరుగుతుండటంతో గిరిజనులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

అనంతరం స్థానిక వీఆర్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సన్యాసిరావు, సర్పంచ్ బాబురావు పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట

### - ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి ఆర్థికంగా చేయూతనిస్తుందని గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం రెండో విడత వైస్సార్ ఆసరా పథకం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లా డుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళ పక్షపాతి అని,అన్ని రంగాల్లో మహిళలను అగ్ర స్థానంలో నిలబెట్టేందుకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనమన్నారు. పాదయాత్ర లో ,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దసరా పండుగ ముందే వైస్సార్ ఆసారతో పండుగ వచ్చింది అని అన్నారు, ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు గాజువాక నియోజకవర్గ పరిధిలో మొత్తం5492 సంఘాలు,56040 సభ్యులకు 38 కోట్ల 29లక్షలు రూపాయలు డ్వాక్రా మహిళలకు ఎటువంటి అవినీతి కి ఆస్కారం లేకుండా వారి ఖాతాలోనే నేరుగా పడుతున్నాయని తెలిపా ారు. ఆంధ్రప్రదేశ్ మహి ళలు సీఎం జగన్మోహన్ రెడ్డికి ఋణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిసనర్ శ్రీధర్ ఏ పి డి రజిని కుమారి, సి ఓ సూర్యనారాయణ, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీ రెడ్డి, బొడ్డు నరసింహ పాత్రుడు, మహమ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, రాజన రామారావు,డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చిన తల్లి, యువశ్రీ, రోజా రాణి, మంత్రి మంజుల, దొడ్డి రమణ, బొడ్డ గోవింద, దర్మాల శ్రీను, కోమటి శ్రీను, బోగది సన్నీ, సిరట్ల వాసు,గొందేసి బుజ్జి, ఎన్నేటి రమణ, చిత్రడా రమణ,మహిళ సంఘాలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనువాస్



పరవాడ : మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన మండల వ్యవసాయ సలహా కమిటీ మీటింగ్ ను పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అనుమతితో శుక్రవారం మండల ఎన్ఆర్ఈజీఎస్ సమావేశ హాలులో మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ హాజరైన్నారు అనంతరము అమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించి ఉన్నారు. అలాగే కమిటీ సభ్యులందరూ సంక్షేమ పథకాలు రైతులకు అందేలా చూడాలని చెప్పారు . చైర్మన్ కోన రామారావు మాట్లాడుతూ రైతులందరూ ఈకేవైసీ పంట నమోదు చేసుకోవాలని చెప్పారు. పరవాడ పెద్ద చెరువు నుంచి వృధా గా పోయే నీరును ఊట గడ్డ నుంచి వృధాగా పోయే నీరును దిగువన చెక్ డాం నిర్మిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని అధికారులకు సూచించారు. మండల వైస్ ఎంపీపీ శ్రీ బంధం నాగేశ్వరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు పాదయాత్రలో రైతులకు ఇచ్చిన హామీలు నెర వేరుస్తున్నారని చెప్పారు . మండల వ్యవసాయాధికారి చంద్రావతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఇరిగేషన్ ఎఇ రామ్ లక్ష్మణుడు కమిటీ సభ్యులు బండారు రాజశేఖర్ , పోలిరెడ్డి అప్పారావు,బోండా సతీష్, దేము నాయుడు, కోరుకొండ కృష్ణ ,కూ0ద్ర పు సీతారామయ్య, ఏఈఓ సంజీవ్‌రావు, వరలక్ష్మి తథితర్లు పాల్గొన్నారు.

తదనంతరం మండల వ్యవసాయ సలహా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఎంపీపీ శ్రీమతి పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించారు. అలాగే వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరావు,పరవాడ సర్పంచ్ అయిన సిరపురపు అప్పల నాయుడును దుశాలువాతో సత్కరించారు.

## గాజువాక వైకాపా లీగల్ సెల్ కార్యవర్గ ఎన్నిక




గాజువాక : వైస్సార్సీపీ లీగల్ సెల్ అధ్వర్యంలో స్థానిక ఎస్ బి టి హొటల్ లో శుక్రవారం లీగల్ సెల్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ పాల్గొని మాట్లాడారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ముందుగా విశాఖపట్నం బార్ అసోయేషన్ కొర్ కమిటీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ జి. మహేశ్వర రెడ్డి, విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ కరణం కృష్ణ పర్యవేక్షణ లో కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. గాజువాక వైకాపా లీగల్ సెల్ అధ్యక్షులు గా ఎం జి డబ్ల్యూ డేవిడ్ రాజు, గౌరవ అధ్యక్షలుగా ఎ.మురళీమోహన్‌రావు సెక్రెటరీ గా ఎ.సోమేశ్వరరావు లను ఏకగ్రీవముగా ఎన్నికున్నట్లు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో గాజువాక లీగల్ సెల్ న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం



విశాఖపట్నం : అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల ఉచిత పంపిణీ కార్యక్రమం 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి చేతుల మీదుగా జరిగింది. 27వ వార్డ్ శానిటరీ సిబ్బందికి పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ వీరారావు బుజ్జి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలులో అక్షయపాత్ర ఫౌండేషన్ చేసిన కార్యక్రమాలు ప్రశంసనీయం అని ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో అన్నదానం లేదా నిత్యావసర సరుకుల పంపిణీ వేలాదిమందికి వారి సంస్థకే చెల్లుతుంది అని ఆయన అన్నారు. మానవసేవే మాధవసేవ గా భావించి వారు చేస్తున్న సేవలు ఎంతో మంది పేదప్రజలకు ఉపయోగకరమని అన్నారు. సుమారు 150 మంది పేదవాళ్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధి దాసు, జోన్ 3 అసిస్టెంట్ కమీషనర్ రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యం, తెలుగుదేశం వార్డ్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి సత్య నారాయణ రెడ్డి, పి.వి.రమణారావు, శివప్రసాద్, వెంకన్న, శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 51వ వార్డు లో వైయస్సార్ ఆసరా వారోత్సవాలు



కంచరపాలెం : ఉత్తర నియోజక వర్గం పరిధి 51 వ వార్డు లో వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ ఆధ్వర్యంలో శుక్రవారం వైయస్సార్ ఆసరా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్ర అక్క చెల్లెమ్మలకు రుణమాఫీ చేస్తానన్న హామీని 'మాట తప్పం మడమ తిప్పం'' అన్న మాట నిలబెట్టుకుని పేదల పెన్నిధి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు . ఒక్క 51 వ వార్డులో 270 గ్రూపుల కి 10,46,78000 రూపాయలు కేటాయించి నందుకు డ్వాక్ర మహిళలు జగన్మోహన్ రెడ్డి కి అండగా ఉంటామని అని సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికి కులం,మతం, ప్రాంతం పార్టీలు చూడకుండా నిజమైన పేదలకు ప్రతి ఒక్క సంక్షేమ పథకం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సి.ఓ శ్రీరామ్, సచివాలయం అడ్మిన్ లు వెల్ఫేర్ కార్యదర్శులు, ఆర్.పి లు వాలంటీర్లు, దమయంతి, రత్నం, వై వరలక్ష్మి, శ్యామ్, సాధు,రాణి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పీవీ జీవితం.. యువతకు పాఠం!

నాయకుడనేవాడికి సింహానికి ఉండే శక్తి, నక్కకు ఉండే యుక్తి రెండూ ఉండాలని ఐరోపా చాణక్యుడు నికొలో మాకియవెలి (1469-1527) చెప్పాడు. ఈ శక్తియుక్తులు పుష్కలంగా ఉండటంతో పాటు అదనంగా అసాధారణ స్థాయిలో విద్వత్తు, పాండిత్యం, చాతుర్యం, భాషా నైపుణ్యం, వ్యక్తీకరణ సామర్థ్యం, తత్త్వజ్ఞానం వంటి అపార అద్భుత లక్షణాల కలబోత మన అపర చాణక్యుడు పీవీ నరసింహారావు. ఆ కర్మయోగి, మౌనముని శత జయంతి ఉత్సవాలు జరపాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం, కార్యాచరణలతో తెలుగు జాతి పరవశిస్తున్నది. పీవీ జీవితం నిస్సందేహంగా మనకు స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయం. ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి జీవితసారాన్ని నాలుగు మాటల్లో చెప్పాలంటే, అవి: రాజనీతిజ్ఞత, స్థితప్రజ్ఞత, ప్రాప్తకాలజ్ఞత, విజ్ఞత.

రాజకీయాలను నడపడంలో, పాలనను నిర్వహించడంలో ఉన్న నేర్పు- రాజనీతిజ్ఞత, రాజకీయాలంటే దేశసేవ అని విశ్వసించిన సత్తెకాలపు తరంలో రాటుదేలి, పాలిటిక్స్ పరమావధి పవర్ మాత్రమే అని నమ్మిన తరంతో పయనించి, ఈ క్రమంలో సొంత సులక్షణాలు మంటకలిసిపోకుండా జాగ్రత్తపడిన నేత ఆయన. స్వాతంత్ర్య సమరం, నిజాం వ్యతిరేక తిరుగుబాటు, జై ఆంధ్రా ఉద్యమం, తెలంగాణ పోరాటాలు, మహాసముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో నిత్యం ఉండే ఆటుపోట్లు ఆయనను అప్రయత్నంగానే రాజనీతి దురంధరుడ్ని చేశాయి. సాహితీ సాంగత్యం, అధ్యయనాభిలాష, పుస్తక పఠనం మేధస్సుకు పదునుపెట్టి తనకంటూ ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి.

బహుభాషా సాహిత్యంతో, జర్నలిజంతో, న్యాయవాదంతో, ఆధ్యాత్మికతతో మమేకమై రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా అంచెలంచెలుగా ఎదిగి చివరకు అత్యున్నతమైన ప్రధానమంత్రి పీఠాన్ని అలంకరించిన తత్త్వవేత్త ఆయన. రాజకీయాలకు దాదాపు దూరమైన ఆయన జీవనసంధ్యలో మఠాధిపతిగా గడిపేద్దామనుకుంటున్న దశలో అనూహ్యంగా దేశాధిపతి అయ్యారు. దేశముదుర్లకు ఆలవాలమైన కాంగ్రెస్ పార్టీలో ఎలా మెలగాలో, ఎక్కడ తగ్గాలో తెలియబట్టి, అవమానాలు ఎదురైనా పరిణతితో మెలగబట్టి.. రాజీవ్‌గాంధీ హత్యానంతరం కాంగ్రెస్‌కు పీవీ గుర్తుకొచ్చారు. తిమ్మిని బమ్మిని చేసే, భజన స్తోత్రాలతో అధిష్ఠానాన్ని ఖుషీచేసే పలువురు ఉత్తరాది నేతలున్నా తెలుగు బిడ్డకు పిలుపువచ్చింది. ఆ అవకాశం వచ్చిందే తడవుగా.. దక్షిణాది నేతలు హస్తినలో చక్రం తిప్పలేరన్న అభిప్రాయం శుద్ధతప్పని నిరూపించారు. చక్రం తిప్పే అవకాశం వస్తే ఎంత బాగా తిప్పుతారో ప్రపంచానికి తన బహుముఖ ప్రజ్ఞా పాటవాలతో చాటారాయన.

దుఃఖాలు కలిగినప్పుడు కలత చెందకపోవడం, సుఖాల మీద ఆశలేకపోవడం, రాగం, భయం, క్రో ధం లేకపోవడం, బాహ్య ప్రయోజనాల పట్ల అపేక్ష లేకపోవడం, ఆత్మస్వరూపం పట్ల సంతృప్తి కలిగి ఉండ టం పీవీని భారత రాజకీయాల్లో సమున్నత నాయకుడిగా నిలబెట్టాయి. ఇవన్నీ సమ్మిళితమైన వ్యక్తిని స్థితప్రజ్ఞుడు అంటారు. ఈ పదం అతికినట్టు సరిపోయే అరుదైన భారతీయ రాజకీయ నాయకుడు పీవీ. విధేయుడని పిలిచి పగ్గాలిస్తే పదవి చేపట్టాక దేశ సేవే పరమావధి అంటూ ఏకు మేకయ్యాడని భావించారు. అప్పుడు ఉత్తరాది నేతలను వాడుకుని కాంగ్రెస్ నాయకత్వం వేసిన ఎత్తుగడలను పీవీ గాబరా పడకుండానే ఎదుర్కొన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం, తప్పయినా ఒప్పయినా, ఓపిగ్గా, ప్రశాంతంగా వ్యవహరించడం ఆయనకు అలవాటు. కేసుల మీద కేసులు ఎదుర్కోవాల్సి వచ్చినా మనోనిబ్బరం కోల్పోకుండా నిలబడి నిర్దోషిత్వం నిరూపించుకున్న వ్యక్తిత్వం ఆయనది.

సమయ సందర్భాలను బట్టి, ముందున్న సవాళ్లను బట్టి మెలగడమే ప్రాప్తకాలజ్ఞత. నిజానికి ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పీవీకి అంత అద్భుతమైన పేరు ప్రతిష్ఠలు రాలేదు. కానీ పీఎం పదవి వచ్చాక మైనారిటీ ప్రభుత్వాన్ని నిండు ఐదేండ్లు నిలబెట్టుకోడానికి ఆయన సమయానుకూలంగా తీసుకున్న నిర్ణయాలే కారణమంటారు. నెహ్రూ కుటుంబానికి చెందని తాను.. భజనపరులతో నిండిన కోటరీ మాటలు నమ్మి నిర్ణయాలు తీసుకునే అనుభవం లేని పార్టీ నాయకత్వాన్ని నిభాయించాల్సిన సంకట స్థితి. సాటి సీనియర్లు ఈర్ష్యాద్వేషాలతో, స్వప్రయోజన రాజకీయాలతో, సొంత అజెండాలతో ఉక్కిరిబిక్కిరి చేసినా.. ప్రతి సంక్షోభాన్నీ అవకాశంగా మలుచుకుని తెలివిగా వ్యవహరించారు

## సత్యవరం జంక్షన్లో జడ్పీ చైర్పర్సన్ విజయమ్మకు ఘన స్వాగతం

### - ఎంపీపీ ఆరంగి మురళీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



నరసన్నపేట : శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా తన స్వగ్రామం ఇచ్ఛాపురం విచ్చేయుచున్న సందర్భంగా మార్గమధ్యంలో నరసన్నపేట నియోజకవర్గం ముఖద్వారం అయిన సత్యవరం జంక్షన్లో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ కుగజమాలతో సత్కరించారు. జిల్లాకు చెందిన బీసీ మహిళలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నియమించడం పట్ల సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం భారీ ర్యాలీ న్విహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చింతు అన్నపూర్ణమ్మ, చింతు రామారావు, పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ అధ్యక్షన మండలంలో ఉన్న అన్ని సచివాలయ మహిళా పోలీస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, స్కూల్ టీచర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో రాజపు అప్పన్న , స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ రవి తదితరులు పాల్గొనడం జరిగింది.



నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, రాజపు అప్పన్న , స్పెషల్ ఆఫీసర్,ఎంపిడిఓ రవి, ఏఓ సునీత, ఏడీ భారతి మరియు సచివాలయ విఏఏ పాల్గొనడం జరిగింది.

## సమయం

### 'దళారీల లోకం'

భూమికి శాపమా!
పేదల పాపమా!
దళారీల లోకంలో
రోజు-రోజుకి భూమి రేట్లు
పెంచుకుపోతుంటే;
సామాన్యుడు చెట్టు నీడకై పోతుంటే;
దళారీల ఆట ప్రభుత్వం కట్టించకపోతుంటే ...॥భూమి॥
తన ఒంటిమీద వెండ్రుకలను
తానే లెక్కించనోడు
భూమి రేటును ఎలా లెక్కించగలడు.
రియల్ ఎస్టేట్ అంటూ మీసాలు నుల్పినోడు
లాభాలార్జనతో మానవత్వం మర్చినోడు
తాంభూలమంటూ ఎవడి మేత వాడికేసి
నోర్లు మూయించినోడు
పేదోలపై ఫెనుభారము మోపినోడు... ॥భూమి॥
రాత్రి చూసేకా... ఉదయానికి
జనాభా పెరిగిపోతుంటే;
పుట్టె ప్రతీ మనిషి గూడు కోసం
మూడు మూరలు భూమిని ఆశిస్తుంటే;
పిట్ట గదుల రూపములో ఇల్లు నిర్మించుకుపోతుంటే;
ఆ, అదును-పదును చూసుకొని
లాభార్జన మూలమని
మానవత్వమన్నది మరచి
ఇది పాపం- ఇది పుణ్యం యోచల లేకుండా!
రియల్ ఎస్టేట్‌లు రాజ్యం ఏలుతుంటే; ...॥భూమికి॥

రచయిత
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : ఆశ్వీయుజ; తిథి : తదియ ఉ.11.19; విశాఖ రా.9.12; వ.రా.12.57ల 2.27.
శనివారం 09-10 -2021

**మేషం :** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **వృషభం :** ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిథునం :** చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. **కర్కాటకం :** ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం :** మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య :** నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి. **తుల :** దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. **వృశ్చికం :** విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **ధనుస్సు :** వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. **మకరం :** సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **కుంభం :** కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. **మీనం :** కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరిణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

# కాలభైరవుడు అలా ఆవిర్భవించాడు



కాశీ వెళితే అక్కడ తప్పనిసరిగా కన్పించే విగ్రహం భైరవుడు. భయాన్ని కలిగించేలా ఆయన రూపం వుంటుంది. కాశీ క్షేత్రపాలకుడిగానే కాకుండా అనేక క్షేత్రాల్లో ఆయన క్షేత్ర పాలకుడిగా కనిపిస్తుంటాడు. అసితాంగ భైరవుడు .. రురు భైరవుడు .. చండ భైరవుడు .. క్రోధ భైరవుడు .. ఉన్మత్త భైరవుడు .. కపాల భైరవుడు .. భీషణ భైరవుడు .. సంహార భైరవుడు .. అనే ఎనిమిది నామాలతో ... వివిధ ముద్రలతో భైరవుడు దర్శనమిస్తూ వుంటాడు.

భైరవ అనే పేరే ఆయనలోని అపారమైన శక్తిని ఆవిష్కరిస్తున్నట్టుగా వుంటుంది. ఎదుట నిలిచినది ఎలాంటి శక్తి అయినా ఆయన ధాటిని తట్టుకుని నిలబడటం కష్టమనిపిస్తుంది. ఆయా క్షేత్రాలకి భైరవుడు పాలకుడని తెలిసినప్పుడు ... శునకాన్ని వాహనంగా కలిగిన ఆయన రూపాన్ని చూసినప్పుడు ఆయన గురించి తెలుసుకోవాలనే ఆసక్తి కలగకపోదు. వీరభద్రుడిలా భైరవుడు కూడా శివుడు నుంచి ఆవిర్భవించినవాడే. తనని అవమానపరచడమే కాకుండా, తనకి సతీదేవిని దూరం చేసిన దక్షుడిపై శివుడు ఉగ్రుడవుతాడు. వీరభద్రుడిని సృష్టించి దక్షుడి శిరస్సును ఖండింపజేస్తాడు. అలాగే తన విషయంలో అవమానకరంగా వ్యవహరించిన బ్రహ్మదేవుడిపై కూడా శివుడు ఆగ్రహా వేశాలను వ్యక్తం చేస్తాడు. ఆ సమయంలోనే 'భైరవుడు'ని సృష్టించి బ్రహ్మదేవుడి తలను ఖండించమని ఆదేశిస్తాడు. మహా పరాక్రమవంతుడైన భైరవుడు క్షణమైనా ఆలస్యం చేయకుండా బ్రహ్మదేవుడికి గల అయిదు శిరస్సుల్లో, ఏ శిరస్సు అయితే శివుడిని అవమానపరుస్తూ మాట్లాడిందో ఆ శిరస్సును ఖండించి వేస్తాడు. ఆ తరువాత బ్రహ్మహత్యాపాతకం నుంచి బయటపడటానికి తాను ఏం చేయాలో చెప్పమని భైరవుడు అడుగుతాడు. ఖండించినటు వంటి బ్రహ్మ దేవుడి యొక్క కపాలంతో అనేక ప్రాంతాలను దర్శిస్తూ ఉండమనీ, ఎక్కడైతే ఆ కపాలం పడుతుందో, అక్కడితో ఆయన పాపం ప్రక్షాళన అవుతుందని శివుడు

## సంకీర్తన

చెబుతాడు. భైరవుడి చేతిలోని బ్రహ్మదేవుడి కపాలం కిందపడిన ప్రదేశమే నేడు 'బ్రహ్మ కపాలం' గా పిలవబడుతోంది. ఆ తరువాత శివాజ్ఞ ప్రకారం కాశీ క్షేత్రానికి చేరుకున్న భైరవుడు అక్కడ క్షేత్రపాలకుడిగా ఉండిపోతాడు. ఆ తరువాత అనేక శైవక్షేత్రాల్లో ఆయన మూర్తిని క్షేత్రపాలక శిలగా ప్రతిష్ఠించారు. ఆ క్షేత్రాల్లో భైరవుడు కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించ బడుతూ వుంటాడు. ఈ స్వామిని ఆరాధించడం వలన దుష్ట శక్తుల నుంచి రక్షణ లభిస్తుందనీ, పాడిపంటలు వృద్ధి చెందుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటిస్తుంటారు.

# జీవో నెం.217ను రద్దు చేయాలని
## కేంద్ర మత్స్యశాఖమంత్రి కి వినతి పత్రం అందజేత



భీమునిపట్నం : మత్స్యకారుల జీవన విధానాన్ని అస్తవ్యస్తం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రిలీజ్ చేసినటువంటి జీవో నెం. 217 ను రద్దు చేయాలంటూ, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మత్స్యకార సెల్ ఆధ్వర్యంలో నెల్లూరులో జరిగిన మత్స్య మహా గర్జన బహిరంగ సభకు విశాఖపట్నం నుండి భాజపా జిల్లా మత్సకార నాయకులు హాజరై ఆ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మత్సశాఖ మంత్రి మురుగన్ కి వినతి పత్రం అంద జేశామని. విశాఖపట్నం జిల్లా భాజపా మత్సకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మత్స్యకార సెల్ కన్వీనర్ బొమ్మిడి గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు మత్సకార సెల్ ఇన్చార్జ్ చంద్రమౌళి, రాష్ట్ర మత్స్యకార సెల్ సభ్యులు సురాడ రాజు, జిల్లా కార్యదర్శి దానేశ్వర రావు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కదిరి రాము, శ్రవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్,కూచిభట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదములు అందజేశారు.

# తుమ్మలబందలో తాగునీటి కష్టాలు

కొయ్యూరు : కొయ్యూరు మండలం మంప పంచాయతీ తుమ్మలబంద గ్రామస్తులు వాటర్ ట్యాంకు మోటర్ పని చేయక మంచినీటికి నానా అవస్థలు పడుతున్నారని జేఏసి మండల కన్వీనర్ మాకాడ బూరుగులయ్య, ఇంగువ కుమార్ రాజా, బూరుగు వవెంకటరావు, గూడెపు లక్ష్మణ్, వాణిప్రకాష్‌లు తెలిపారు. గ్రామస్తులు బాగు చేయాలని సంబంధిత అధికారులకు పలు మార్లు తెలియజేసిన పట్టించుకునే పరిస్థితి లేదని, నేటికీ నెల రోజులు గడుస్తున్న మంచి నీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని వీరు డిమాండ్ చేశారు.



మంచినీటి ట్యాంక్

# పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ రఘువర్మ



పాఠశాలను సందర్శిస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం చంద్రయ్యపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజక వర్గం ఎమ్మెల్సీ పాకలపాటి రఘవర్మ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. లంబసింగి అధికార పర్యటనకు వెళుతూ మార్గమధ్యంలో ఉన్న చంద్రయ్యపాలెం స్కూల్‌ను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిశుభ్రతను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల క్రమశిక్షణ చూసి ముచ్చట పడిన ఎమ్మెల్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుద్ధరాజు చక్రపాణి రాజును ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు అల్లూరి శివవర్మ పాల్గొన్నారు.

# జడ్పీచైర్మన్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్
## ముఖ్య కార్యనిర్వహణ అధికారికి పియస్.రాజు చిరు సత్కారం





పరవాడ : జిల్లాపరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర అధికారికంగా భాద్యతలు స్వీకరించుచున్న సందర్భంగా...

పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ మరియు పరవాడ జడ్పిటిసి పి.యస్.రాజు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. తదనంతరం జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగార్జున సాగర్ ని వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, పరవాడ జడ్పిటిసి పి.యస్.రాజు పెందుర్తి జడ్పిటిసి వుప్పిలి దేవి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరము దుశాలువాతో సత్కరించారు.

# బీజేపీ ఆర్థిక విధానాలవలన ఆర్థిక సంక్షోభంలో దేశం
## - సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా



గాజువాక : బీజేపీ ఆర్థిక విధానాలు వలన దేశం సంక్షోభంఎదుర్కొంటుందని ఇప్పటికే విమానాశ్రయాలు, పోర్టులు ప్రయివేటు పరం అయ్యాయని ఇప్పుడు ఉక్కు పరిశ్రమలు కూడా కారుచౌక కు ఆదాని, అంబానీలు కు అమ్మలని చూస్తున్నారని ఒకవైపు కర్షకులు, కార్మికులు రోడ్లపై ఉద్యమాలు, ఆందోళన బాట పట్టరాని ఒకవైపు ఉత్తరప్రదేశ్ లఖింపూర్ సంఘటన జలియన్ వాలిబగ్ ను తలపించిందని, అప్పుడు బ్రిటిష్ వాళ్ళు మన భారతీయులను మట్టుబెడితే ఇప్పుడు మోడీ దేశీయులు మన భారతీయులను అన్యాయంగా చంపేశారన్నారు. ఉక్కుపరిరక్షణ ఉద్యమం 239 వ రోజు దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకు పడ్డారు. ఇప్పటికే ఢిల్లీలో అఖిల పక్షంగా కేంద్ర ఆర్థిక మంత్రి ఉక్కు మంత్రులను కలిసి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించారదని విజ్ఞప్తి చేశామన్నారు. సీపీఐ పార్టీ గా ఉక్కు ఉద్యమానికి అండగా ఉంటామన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాలగా ఏకతాటిపై నిలిచి ఉద్యమాన్ని ఉదృతం చేయాలన్నారు. పోరాటానికి ఎవ్వరు అయిన తలవంచక తప్పదని చివరికి విజయం ఉక్కు కార్మికులదే అన్నారు. పొరటకమిటి చైర్మన్ డి ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉక్కుకార్మిక సంఘాల నాయకులు మంత్రి రాజశేఖర్, గంధం వెంకటరావు, కె సత్య నారాయణ రావు, అనిపెద్ది మసేను రావు, జె. రామక్రిష్ణ, జి బోసుబాబు, జె అయోధ్యరాం, మస్తానప్ప, వరసల శ్రీనివాస్, రాజబాబు, సీపీఐ పార్టీ నాయకులు ఏజె స్టాలిన్, యేలేటి శ్రీనివాసరావు, తాంద్ర కనకరాజు, చీకటి శ్రీనివాస్,జి.ఆనంద్, పి పెద్దిరాజు, స్టీలు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెన్నేటి విశ్వనాథం 127వ జయంతి వేడుకలు



విశాఖపట్నం : ప్రముఖ స్వతంత్ర సమర యోధులు, విశాఖపట్నం మాజీ ఎంపీ ఈ ప్లాంట్ సాధకుడు అయినటువంటి తెన్నేటి విశ్వనాథం 127 వ జయంతి వేడుకలు జగదాంబ జంక్షన్ లో గల ఆయన విగ్రహానికి భాస్కర మూర్తి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కామ్రేడ్ నర్సింగ్ రావు, వైసీపీ యువ నాయకులగు ద్రోణంరాజు శ్రీవత్సవ, ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ అప్పలకొండ, సీనియర్ బీసీ నాయకులు జగదీశ్వర రావు, నాగావళి ఫౌండేషన్ ఫౌండర్ జీవి భాస్కరరావు కేబీఎన్ మూర్తి సీనియర్ న్యాయవాది వారి యొక్క సమక్షంలో తెన్నేటి విశ్వనాథం కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీవత్సవ మాట్లాడుతూ తన తాత అయిన ద్రోణంరాజు సత్య నారాయణ విశ్వనాథం శిష్యులని స్టీల్ ప్లాంట్ ఉక్కు కర్మాగారం కోసం ఆయన ఎన్నో ఉద్యమాలు చేశారని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిరంకుశ వైఖరి వల్ల మన స్టీల్ప్లాంట్ మనకు దూరం అయ్యే ప్రమాదం ఉందని నేటితరం మేమంతా ఆయన ఆదర్శంగా తీసుకొని ఉద్యమిస్తామని తెలియజేశారు. అలాగే కామ్రేడ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు స్టీల్ ప్లాంట్ ను ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రైవేటీకరణ జరగకుండా చూసుకుంటామని ఎటువంటి ప్రాణ త్యాగానికైనా సిద్ధమేనని తెలియజేశారు బీసీ నాయకులు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ తేనేటి విశ్వనాథ గారి స్వప్న అయినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడడమే మా బాధ్యత అని అందరూ కలిసికట్టుగా కేంద్రాన్ని వ్యతిరేఖించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్ రావు ఉమామహేశ్వరరావు సీనియర్ నాయకులు సిటీ మోటార్స్ వెంకటేశ్వరావు కోట రమేష్ సత్యనారాయణ చారి కోరుమిల్లి సురేష్ గవర్ రమణ కే సతీష్ రాధమ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూములపై ఎంతటి వారు వచ్చినా ఉపేక్షించేది లేదు
## అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు





అనంతగిరి : అనంతగిరి మండలం మారుమూల రొంపల్లి పంచాయతీ బురుగ, చిన్నకోనెల గ్రామాల్లో గిరిజనుల భూములు భూస్వాములు ఆక్రమణ భూములు అన్యాయక్రాంతంపై బురాగ,చిన్నకోనెల గ్రామాల్లో ఆక్రమణకు గురి అయిన భూముల విషయం పై విచారణ జరిపించాలనిఅనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు పాడేరు ఐటిడిఎ ప్రొజెక్టు అధికారి శ్రీ రోణంకి.గోప్పాలకృష్ణ గారికి సబ్-కలెక్టర్‌కి పిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు అనంతగిరి రెవిన్యూ బృందం ఆర్.ఐ.సింహాచలం, మండల సర్వయార్ శ్రీనివాస్, వీ.ఆర్.ఒ.కె.రాంబాబు పంచాయతీల సర్వేయార్ల ఆధ్వర్యంలో సర్వే చెయగా బురగ గ్రామంలో 93 ఎకరాల 67 సెంట్లు ఉండగా ప్రభుత్వ భూమి 30 ఎకరాల 19 సెంట్లు కలదు జిరాయితీ భూమి 63 ఎకరాల 48 సెంట్లు భూమి ఉన్నది విక్రయం పేరుతో ఆక్రమించుకొన భూస్వాములు మల్లిరెడ్డి. దొర్రబాబు 39-33 కర్రీ. శ్రీవిధ్య .10-09 ఢిల్లీ బాబు. 5-34 మొత్తం 5476,బూరుగగ్రామంలో భూ స్వాములు గిరిజనుల పేర్లు కాకుండా గిరిజనేతర వారి పేర్లు రికార్డు చేయించు కొన్నారు,ఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ గిరిజనుల భూములు భూస్వాములు వారి పేర్లు రద్దు చేసి గిరిజనులకు వారి పేరున వెబ్ లేండ్,వన్ బీ,అడంగలలో, గిరిజనుల పేర్లు నమోదు చేయాలని, రెవిన్యూ అధికారులను కోరారు గిరిజనుల భూముల జోలికొస్తే,భూ బకాసురులను,రియల్ ఎస్టేట్ దొంగలను తరిమి కొట్టాలని సాంప్రదాయ ఆయుధాలు రోకలి బండలతో,చీపురు కట్టాలతో తరిమి కొట్టాలనిహెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కోటపర్తి.చిరంజీవిసిపిఎం నాయకులు సోమేల. నాగులు,జన్ని. సుబ్బారావు, జేష్ఠ.వెంకటరమణ. రెవెన్యూ సిబ్బంది ఆర్.ఐ.సింహాచలం, సర్వేయర్,శ్రీనివాస్. వీఆర్.ఓ.కె.రాంబాబు, కార్యదర్శి . బాడంసుభ శేఖర్ ,సచివాలయ సర్వేయర్లు బాలకృష్ణ, భాస్కర్, లక్ష్మన్,కృష్ణ, రఘు మరియు సచివాలయ సిబ్బందిస్ధానిక వార్డు మెంబర్ సోమేల. అప్పలరాజు, కె.సింహాచలం,సింహాద్రి, వాలంటరీ స్ధానికులు పాల్గొన్నారు.



# గుమ్మకోట పంచాయతీ లో డిఈఓ ఆకస్మిక పర్యటన



అనంతగిరి : అనంతగిరి మండలం గుమ్మ కోట పంచాయతీ పరిధిలో ఉన్నమారుమూల ప్రాంతమైన గాలిపాడు స్కూల్ పర్యటనలో భాగంగా గాలిపాడు స్కూల్ ఉపాధ్యాయుని పై గ్రామస్తులను వివరణ అడగగా, సక్రమంగా విధులకు, హాజరు కారని, నేడు కూడా హాజరు కాలేదాని గ్రామ స్తులు తెలిపారు. ఇతని పై తగు చర్యలు తీసుకోమని కోరారు. గుమ్మ కోట ప్రాథమిక పాఠశాలను కూడా పాడేరు(ఏజెన్సీ ) డి ఈ ఓ డాక్టర్ రమేష్ బాబు తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉన్న పిల్లలకు కొన్ని ప్రశ్నలు అడగు గా తగు సమాదానాలు చెప్పడం జరిగింది, పాఠ శాల రికార్డులను పరిశీలించి భవనాలులేని పాఠశాలలకు (బురదగెడ్డ, దబ్బలపాడు, గాలిపాడు) పాఠశాల భవనాలు మంజూరు అయ్యో విధంగా పై అధికారులకు తెలియపరుస్తా మని హామీ ఇచ్చారు. మరియు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సక్రమంగా విధులులకు హాజరుకాకుండా డుమ్మా కొడుతూ వారి స్థానములో వాలంటీర్లను నియమించి తక్కువ వేతనం ఇస్తూ వారిచే తరగతులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పై తగు చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు .పై సమస్యలపై గుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు వినతిపత్రం డి ఈ ఓకి ఇచ్చారు. వీరితో పాటు అనంతగిరి మండల యమ్ ఈ ఓ యల్ బి వెంకట్రావు, సిసి జయప్రసాద్, నాయుడు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి. మహేష్ పాల్గొన్నారు.



# జగనన్న ఆసరా మహిళలకు వరం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్




చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

నాతవరం : జగనన్న ఆసరా మహిళలకు వరమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చెప్పారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య ఆదితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా సొమ్మును ప్రతీ మహిళా అభివృద్ధి చెందాలని కోరారు. మొదటి విడతగా గత ఏడాది కూడా ఆసరా పథకం ద్వారా రూ.9.47కోట్లు అందజేశామన్నారు. ఈ ఏడాది రెండో విడతగా రూ.9.50కోట్లు పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా మండలంలో 1322 సంఘాలలో 15744 మంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీ సొమ్ము ప్రతీ మహిళ వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు, ఎంపిపి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ అంకం రెడ్డిర జమీలు, వైస్ ఎంపిపి పైల సునీల్, తహశీల్దార్ జానకమ్మ, ఏపిఎం మంగ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నాతవరం ఎంపీపీ లక్ష్మణ మూర్తి,

# వైస్ ఎంపీపీ సునీల్ బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీపీ

నాతవరం : నాతవరం ఎంపిపిగా ఎన్నికైన సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపిపి సునీల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్ మాట్లాడుతూ పభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించే విధంగా చూడాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు.

నాతవరం మండలం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు, స్థానిక నాయకులు అంకంరెడ్డి జమీల్‌కు రుణపడి ఉంటానని చెప్పారు. నాకు ఓటు వేసి గెలిపించి మండలానికి ఎంపిపిగా పంపించిన ప్రతి ఒక్క ఓటరుకు రుణపడి ఉంటానని చెప్పారు. పార్టీకి ప్రజలకు అందుబాటులో ఉండి మండలాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. వైస్ ఎంపిపి సునీల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆశీస్సులతో పార్టీ పెద్దల సహకారంతో పార్టీకి ప్రజలు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన లక్ష్మణమూర్తిని, సునీల్ ను పలువురు ఎంపిటిసిలు, నాయకులు, ఎంపిడిఒ సిబ్బంది అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ అంకంరెడ్డి జమీల్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి నూకరాజు, ఎంపి డిఓ యాదగిరరీశ్వరరావు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వార్డుగా తయారు చేయడమే తన లక్ష్యం

## జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : ఆదర్శ వార్డుగా తయారుచెయ్యడమే తన లక్ష్యమని జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందులనాగరాజు ప్రకటించారు. శుక్రవారం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వార్డులో నెలకొని ఉన్న వీధి దీపాల సమస్యలు,రేషన్ డిపోల సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించారు. విద్యుత్ శాఖ ఏ ఈ తో మాట్లాడి వెంటనే వీధి దీపాలను మరమ్మతులు చెయ్యాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వార్డులో అర్హులందరూ కావున వాక్సిన్ వేయించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు.నాగరాజు వెంట సంతోష్, జానకి, కుమారి, దుర్గ, జాన్సీ, పీఏ దేవి ప్రసాద్ తదితరులు వార్డు పర్యటనలో పాల్గొన్నారు.

# వికలాంగులకు బస్‌పాస్ శిబిరం




భీమునిపట్నం : ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో జరిగిన వికలాంగుల బస్ పాస్ శిబిరం నిర్వహించడం జరిగింది. గతంలో సంవత్సరానికి ఒక సారి రెన్యువల్ చేసేవారు. అదే ఖర్చుతో ప్రస్తుత జగన్ అన్న ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలపరిమితి తో సిటీ, రూట్ పాస్ లు రెండూ కలిపి, అలాగే ఎస్కార్ట్ తో పాటు వందరూపాయలకు ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వచ్చిన అధికారులను బస్ పాస్ లు ప్రభుత్వం లోని పై అధికారులకు తెలియజేసి మెట్రోబస్ లకు కూడా అనుమతించాలని కోరారు. సోమవారం బస్ పాస్ లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మద్దిలపాలెం డిపో సిబ్బంది ఎస్.ఎస్.రావు, జి.వి.ఆర్.రావు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక విశాఖ జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు, మండల అధ్యక్షుడు కొత్తలంక దేముడు, వై. అప్పలకొండ తదితర వికలాంగు లు పాల్గొన్నారు.

# మండల పరిషత్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ

గొలుగొండ : గొలుగొండ మండల ఎంపిపిగా గజ్జలపు మణికుమారి, వైస్ ఎంపిపిగా సుర్ల బాబ్జి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిపి, వైస్ ఎంపిపి మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, గొలుగొండ జెడ్పిటిసి సుర్ల గిరిబాబు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నల్లబెల్లి శ్రీనివాసరావు, 27 గ్రామ పంచాయతీలు సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ కి

# శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి రమణమ్మ

### మండలం అభివృద్ధికి సహకరించాలని కోరిన నర్సీపట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్ లో గౌరవ పూర్వకంగా ఆశీనులు కావడం కార్యక్రమాన్ని ఘనంగా జడ్పిటిసి సభ్యులందరూ నిర్వహించారని నర్సీ పట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ తెలిపారు.శుక్రవారం ఆమె నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె సుభద్రను తాము పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపామన్నారు. నర్సీపట్నం మండల అభివృద్ధికి తమకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ధర్మసాగరం విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులు సుకల అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

# కరోనాతో రోడ్డున పడ్డ ఫోటోగ్రాఫర్స్ కుటుంబాలు

### - ప్రభుత్వం చొరవచూపి ఆదుకోవాలి

### - ఏపీ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ - బొంగరాల సురేష్



జిల్లా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న బొంగరాల సురేష్, అప్పలస్వామి

చోడవరం : కరోనా మహమ్మారి కారణంగా గత రెండేళ్ల నుండి ఫోటోగ్రాఫర్ల కుటుంబాలు వృత్తి పని కోల్పోయి ఆదాయాలు లేక రోడ్డున పడ్డాయని ఏపీ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, విశాఖ జిల్లా సెక్రెటరీ, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొంగరాల సురేష్ అన్నారు. విశాఖలో చిల్డ్రన్స్ థియేటర్ లో గురువారం రాత్రి జరిగిన విశాఖపట్నం ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షులు మధు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఇతర కార్యవర్గ సభ్యుల అభినందన కార్యక్రమంలో సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గత పాలకుల హయాంలోనూ ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన న్యాయం జరగలేదని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం తమను ఆదుకోవాలన్నారు.

కరోనా కారణంగా ఫోటోగ్రాఫర్స్ ఉపాధి కోల్పోయారని, దీంతో ఎంతో మంది తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలన్నారు. అంతకు ముందు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బొంగరాల సురేష్ ను జిల్లా నూతన కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం మాడుగుల, నియోజకవర్గ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుప్పిలి అప్పలస్వామి, శివ, బద్రి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డికి ఘనస్వాగతం...



కంచరపాలెం : ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్ 53 వ వార్డు వైసిపి అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డికి శుక్రవారం ఘన స్వాగతం లభించింది ఈ మేరకు మొదటిసారిగా గుంటూరు నుండి రోడ్డు మార్గాన విశాఖ చేరుకున్నారు. గుంటూరులో అటవీశాఖ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం విశాఖ విమానాశ్రయం , ఎన్ఏడీ కొత్తరోడ్డు, కరాస ,బంగారమ్మ దుర్గలమ్మ అలయంలో దర్శన అనంతరం రోడ్డు మార్గాన మర్రిపాలెం ఆయన స్వగ్రామం వరకు రోడ్డు మార్గాన భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ మేరకు దారిపొడుగునా ముస్లిం మైనార్టీ పెద్దలు పలువురు ఆయనకు పూలమాలతో గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దశా దిశా నిర్దేశం మేరకు పార్లమెంటు సభ్యుడు విజయసాయి రెడ్డి నేతృత్వంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త కెకెరాజు అధ్యక్షతన నాకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ గా పదవి రావడం మాకెంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ పదవి ద్వారా నాకు మరింత బాధ్యత పెరిగిందని రానున్న కాలంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అభివృద్ధికి దోహద పడతానని పేర్కొన్నారు.

కార్యక్రమంలో50 వ వార్ కార్పొరేటర్ లు అల్లు శంకర్ అనిల్ కుమార్ రాజు పార్టీ శ్రేణులు నెట్టిమి ఉదయభాస్కర్ ,షేక్ బాబ్జీ, హనుమంతు సదరం జ్ఞానేష్, ఆల్బర్ట్, బాకీ శ్యాం కుమార్ రెడ్డి, రామలక్ష్మి, జోష్నా, సుశీల, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పాడి పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

- రోజుకు 200 పశువులకు వ్యాక్సినేషన్
- అడ్డూరు పశువైద్యాధికారి డాక్టర్ ఏ.అరుణ్ కిరణ్

చోడవరం:- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాడి పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ చేయించాలని అడ్డూరు పశువైద్యాధికారి డాక్టర్ ఏ .అరుణ కిరణ్ తెలిపారు. మండలంలోని దుడ్డుపాలెం, రాయపు రాజుపేట, అడ్డూరు, గంధవరం గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారిని అరుణ కిరణ్ మాట్లాడుతూ రోజుకు 200 పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని, ఈనెల 30 నాటికి అన్ని గ్రామాల్లో పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తవుతుందని, రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ,తమ పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.



దుడ్డుపాలెం లో గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ వేస్తున్న అడ్డూరు పశువైద్యాధికారిని డాక్టర్, ఏ.అరుణ కిరణ్

# ఎమ్పీపీ గా భాద్యతలు స్వీకరించిన శెట్టి నీలవేణి



అనంతగిరి : అనంతగిరి ఎంపీపీగా సెట్టింగ్ ప్రేమాభిషేకం చేసి బాధ్యతలు స్వీకరించారు మండలంలో 14 ఎంపీటీసీ గారు 9 ఎంపీటీసీలు వైసిపి ఖాతాలో చేరాయి ఈమె తండ్రి శెట్టి ఆనంద్ వైసీపీ పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు ఆయన మీద ఉన్న అభిమానంతో స్థానిక శాసనసభ్యులుచెట్టిఫల్గుణగారిఆశీస్సులు ఈమెకు మెండుగా ఉన్నాయి, ఈమె ఇదివరకు అనంతగిరి పంచాయతీ సర్పంచ్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. ఈమెను ఎమ్పీపీ గా ఎన్నుకోబడిన ఎమ్పీటీసీలకు ఎమ్పీటీసిలను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# పరవాడ నూతన సిఐ గా ఈశ్వర్ రావు బాధ్యతలు స్వీకరణ



పరవాడ:పరవాడ లాఅండ్ అర్డర్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా పెదరెడ్ల ఈశ్వర్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన గతంలో దువ్వాడ ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వర్తించేవారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖర్లుతో అయన మాట్లడుతూ శాంతి భద్రతలు పరిరక్షణకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా సహించేది లేదు అన్నారు.

# ప్రభుత్వ వెబ్ సైట్ లో గిరిజన తెగలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఎంపీటీసీ నాగమణి



పాడేరు:అక్టోబర్.8 ప్రభుత్వ వెబ్ సైట్ లో గిరిజన తెగలను తొలగించడం గిరిజనులకు ఆందోళన కలిగిస్తోందని దేవాపురం ఎంపిటిసి ఎస్ నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనికి కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకుని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికార వెబ్ సైట్ నవశకం లో ఎస్టీ వాల్మీకిని తొలగించడం నేడు భగత కులాన్ని జగనన్న తోడు వెబ్ సైట్ లో తొలగించడంపై గిరిజనులలో ఆందోళన రేకెత్తిస్తోందని అన్నారు. వీటికి బాధ్యులైన వారిపై వెంటనే రాష్ట్రప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేవరాపల్లి ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

-117 మందికి కంటి వైద్య పరీక్షలు -20మంది కంటి ఆపరేషన్ ఎంపిక

దేవరాపల్లి :సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్ సిఈఆర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం శుక్రవారం స్థానిక రామాలయం వద్ద ఏర్పాటుచేసిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ప్రారంభించారు. ఈ క్యాంపు నుద్దేశించి క్యాంప్ మేనేజర్ సాయికృష్ణ, సత్యసాయి బాబా జోనల్ యువజన కార్యకర్త సిహెచ్. వి. రవిశంకర్ మాట్లాడుతూ, 117 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇందులో 20 మందిని కంటి ఆపరేషన్ కి ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. మరో ఎనిమిది మందిని తుది పరి వైద్య పరీక్షల నిమిత్తం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ శివలక్ష్మి, సిమ్రాన్, సూరిదేముడు, మహిళా సేవాదళా సభ్యులు పార్వతిదేవి, పద్మ, భవాని, రమాదేవి, వాలేటి నాగరాజు, దివీశంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లుకు శిక్షణా తరగతులు

## ముఖ్య అతిథిగా పరవాడ ఎంపీపీ పైలా

పరవాడ : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డు మెంబర్లకు రెండు రోజులు పాటు ఎమ్ పిడిఒ హేమసుందర్ రావు అద్యక్షతన శిక్షణ తరగతులు కార్యక్రమం జరుగుచున్నవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరవాడ మండల ఎమ్ పిపి పైల వెంకట పద్మ లక్ష్మీ హజరైన్నారు. ఈ సందర్భంగా పరవాడ మండల ఎమ్ పిపి పైల వెంకట పద్మ లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువచేసే బాధ్యత గ్రామ సర్పంచులదే, వార్డు మెంబర్ల దే, సమర్ధ నాయకత్వం లో గ్రామాలను అభివృద్ధి పదం లో నిలపాలి అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ వ్యవస్థ కీలకం అని చెప్పారు.నూతనంగా ఎన్నికయిన గ్రామ సర్పంచ్,వార్డ్ మెంబర్ లకు ప్రాథమిక శిక్షణ తరగతులు ప్రభుత్వం నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి వార్డు మెంబర్ల మే కదా అని అలసత్వం వహించవద్దని, ప్రజలు ఇచ్చిన అధికారంలో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని నూతనంగా ఎన్నికయిన వార్డు మెంబర్లకు లకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు వుంటాయని చెప్పారు.ఈ కార్యక్రమం లో పరవాడ మండల వైస్ ఎమ్ పిపి బంధం నాగేశ్వరరావు , పరవాడ ఎమ్ పిడిఒ హేమ సుందర రావు , ఇఒఅర్ డిపద్మజ ,పంచాయతీ కార్యదర్శి లు మల్లికార్జునరావు, అచ్చుతరావు, ఎన్అర్ ఇజియస్ నాయుడు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో నిత్యాన్నదానం ను పునః ప్రారంభించిన చైర్మెన్ ఐ.వి.రోహిత్



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం కరోనా వైరస్ కారణంగా తాత్కాలికంగా నిలుపుదల చేయబడిన నిత్యాన్నదానం తిరిగి శుక్రవారం ఉదయం గం. 10-30 ని.లకు భక్తుల సౌకర్యార్థం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్ చేతులు మీదుగా పునః ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏసి రమేష్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు గాదే.రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని సన్నిధిలో నిత్యాన్నదాన పథకం పునః ప్రారంభించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# భీంపోలు పంచాయతీ లో గ్రామసభ

అనంతగిరి : అనంతగిరి మండలంలో భీంపోలు పంచాయతీలో ఈరోజు సర్పంచ్ జన్ని భీమాలమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది, ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులపై తీర్మానాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ స్వామి, సచివాలయ సిబ్బంది,పంచాయతీ ఉపాధ్యక్షులు మామిడి అప్పలకొండ మాజీ సర్పంచ్ జన్ని చిన్నయ్య, వైసీపీ నాయకులు తామరపల్లి రాంబాబు, పంచాయతీ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# పిఏసిఎస్కు స్థలం కేటాయించాలి

గొలుగొండ : మా సంఘం కార్యాలయం మండల కేంద్రం ట్రెజరీ బిల్డింగ్లో ఉందని, ప్రస్తుతం ఈ బిల్డింగ్ శిధిలావస్థకు చేరుకొని రికార్డులు కూడా భద్రపర్చుకొనేందుకు వీలు లేకుండా పోయిందని, కావున మా సంఘానికి సొంత బిల్డింగ్ నిర్మించుటకు మండల కేంద్రంలో 0.6 సెంట్ల స్థలం ఇప్పించాలని చోద్యం పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఈఒ రాజులు శుక్రవారం గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు.

# గ్రామ పరిశుభ్రతే మా లక్ష్యం... : సర్పంచ్ బొండా



పరవాడ : గ్రామపరిశుభ్రతే మాఏకైక లక్ష్యమనీ కలపాక సర్పంచ్ బొండా కనకారావు అన్నారు. వాతావరణంలో మార్పులు వలన కలిగే జ్వరాలుపై అయన ఉక్కుపాదం మోపారు. ముందుగా అయన పరిసరాల పరిశుభ్రతగా ఉంటే గ్రామాల్లో ప్రజలు అరోగ్యంగా ఉంటారు అనేది అయన సిద్దాంతం..దీంట్లో బాగంగా గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. ప్రతిఒక్కరు ఇండ్లు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.. ఇళ్ళుపరిధీలో ఖాళీ కొబ్బరి బొండాలు ఉండకూడదుఅన్నారు. మనఅరోగ్యం మన చేతులోనే ఉంది అన్నారు. ప్రతి ఒక్కరు పలు జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి అనారోగ్యం దరిచేరదు అని ఈ సందర్భంగా కలపాక సర్పంచ్ బొండా కనకారావు అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

---

**IN THE HONOURABLE COURT OF THE IV th ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.208/2020**

**Between:**
**M/s Varun Leasing,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Polipalli Appala Raju ... Plaintiff**
**And:**
**Putta Srinivasa Rao & Another ...Defendants**

**NOTICE**

**To,**
**D-1. Putta Srinivasa Rao,**
**S/o Putta Kailasa Rao,**
**Plot No.T.F.8, BHPV (Post),**
**Sony Grand Apartments, Ramnagar,**
**BSNL Office Back Side, Mindi Road,**
**Visakhapatnam-530012.**

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you. You are here by summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **17-11-2021 at 10.30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.

**Hg: 17-11-2021**

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**ADVOCATES**
**VISAKHAPATNAM-530002**
**Phone : 9985747149**

---

**szIN THE HONOURABLE COURT OF THE IV th ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.206/2020**

**Between:**
**M/s Varun Finance,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Kondra Anand ... Plaintiff**
**And:**
**Patnala Govindh & Another ...Defendants**

**NOTICE**

**To,**
**D-1. Patnala Govindh,**
**S/o Patnala Varahalu,**
**D.No.50-64-3, Seethamma Peta,**
**Kanakamma Vari Veedhi,**
**Near: Kanakamma Temple,**
**Visakhapatnam-530016.**

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you. You are here by summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **17-11-2021 at 10.30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.

**Hg: 17-11-2021**

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**ADVOCATES**
**VISAKHAPATNAM-530002**
**Phone-9985747149**

---

**IN THE HONOURABLE COURT OF THE IV th ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.168/2020**

**Between:**
**M/s Varun Finance,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Kondra Anand ...Plaintiff**
**And:**
**Sangani Suresh Raja & Another ...Defendants**

**NOTICE**

**To,**
**D-1. Sangani Suresh Raja,**
**S/o.Sangani Satyanarayana Raju,**
**D.No.50-93-9/4, Shanthipuram, Akkayyapalem,**
**Near: Amrutha Wines,Visakhapatnam-530016.**
**D-2. Patnala Naga Raju, S/o Patnala Appa Rao,**
**D.No.49-43-23/2, Chinnuru, NGGO's Colony,**
**Near: Masjid, Akkayyapalem,Visakhapatnam-530016.**

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you. You are here by summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **23-11-2021 at 10.30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.

**Hg: 23-11-2021**

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**ADVOCATES**
**VISAKHAPATNAM-530002**
**Phone-9985747149**

---

**IN THE HONOURABLE COURT OF THE V th ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.276/2020**

**Between:**
**M/s Varun Finance,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Kondra Anand ... Plaintiff**
**And:**
**Guntrothu Appala Naidu & Another ...Defendants**

**NOTICE**

**To,**
**D-1. Guntrothu Appala Naidu, S/o Kannayya Dasu, D.No.14-16-17, Ramjogipeta, Maharanipeta, Opp: Fire Office, Visakhapatnam-530001.**
**D-2. Bellana Gaddi Naidu, S/o Satyam, H.No.12-14-25, Prakashrao Peta, Near: Ramalayam, Visakhapatnam-530002.**

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you. You are here by summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **11-10-2021 at 10.30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.

**Hg: 11-10-2021**

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**ADVOCATES**
**VISAKHAPATNAM-530002**
**Phone-9985747149**

# చిన్నశేష వాహనంపై గీతా కృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్పస్వామి



తిరుమల/ తిరుపతి : శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై నెమలి పింఛం, పిల్లనగ్రోవి ధరించి గీతా కృష్ణుడి అలంకారంలో దర్శనమిచ్చారు.



**చిన్నశేష వాహనం - కుటుంబ శ్రేయస్సు** పురాణ ప్రాశస్త్యం ప్రకారం చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవం తుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని దర్శిస్తే కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు.

**శ్రీవారి ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నమూనా బ్రహ్మరథం, వృషభ, అశ్వ, ఏనుగుల సెట్టింగ్ :** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో బ్రహ్మరథం, వృషభ, అశ్వ, ఏనుగులదే అగ్రస్థానం. కానీ కోవిడ్ - 19 కారణంగా ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామివారి వాహనసేవలు ఏకాంతంగా జరుగుతున్న విషయం విదితమే. శ్రీవారి ఆలయంలోని కల్యాణ మండపంలో నమూనా బ్రహ్మరథం, వృషభాలు, అశ్వాలు, ఏనుగుల సెట్టింగులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ శ్రీ వై.వి.సుబ్బారెడ్డి దంపతులు, ఈవో డా. కెఎస్.జవహర్‌రెడ్డి దంప తులు, బోర్డు సభ్యులు శ్రీమతి ప్రశాంతి రెడ్డి, శ్రీ సనత్‌కుమార్, అదనపు ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి దంపతులు, సివిఎస్వో శ్రీ గోపినాథ్ జెట్టి దంపతులు, చీఫ్ ఇంజినీర్ శ్రీ నాగేశ్వరరావు, విజివో శ్రీ బాలిరెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ రమేష్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ మహిళా సమస్యల పరిష్కారానికి కృషి

- ఐసిసి సభ్యురాలిగా పేడాడ రమణి కుమారి
- ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం విమెన్స్ గ్రీవెన్స్ సెల్‌లోని ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ(ఐసిసి) సభ్యురాలిగా నగరానికి చెందిన పేడాడ రమణి కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వుల ను శుక్రవారం స్వీకరించారు.

మహిళలపై వేధింపులు నిరోధించడం, ఈ దిశగా చైతన్యం చేసే కార్యక్రమాలను నిర్వహి స్తారు. ఆంధ్ర యూనివర్సిటీ లో మహిళల సమస్యలు మరియు పరిష్కారానికి నూతనంగా కమిటీ ఏర్పాటు చేసారు. శుక్రవారం యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కృష్ణ మోహన్ దానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ లో ప్రొఫెసర్ విజయ లక్ష్మి,డాక్టర్ బి అర్ అంబెడ్కర్ కాలేజి ఆఫ్ లా (కన్వీనర్), ప్రొఫెసర్ ఎం ఉమ దేవి, డేపరటిమెం ట్ ఆ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ స్టడీస్ (మెంబెర్), ప్రొఫెసర్ ఆర్.పద్మశ్రీ, డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ (మెంబెర్), డాక్టర్ కే.లక్ష్మి కల్పన,డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమన్ జెనెటిక్స్ (మెంబెర్),కె ఉమ మహేశ్వరి ,డిప్యూటీ రిజిస్టర్ అకాడమిక్ (మెంబెర్) గ ఉన్నారు.ఈ కమిటీ సభ్యుల పదవీ కాలము (2) సంవత్సరాలు ఉంటుంది.

యూనివర్సిటీ లో చదువుకుంటున్న విద్యార్థి నులు మరియు ఉద్యోగుల అంతర్గత సమస్యల పరిష్కారానికి ఈ కమిటీ కృషిచేస్తుం దని తెలిపారు. లైంగిక వేధింపుల నిషేధం మరియు నివారణ, హింస మరియు లింగ సున్ని తత్వం తదితర అంశాలపై ఈ కమిటీ కూలం కుషంగా శోధించి పరిష్కారానికి కృషిచేస్తుంద న్నారు.

# తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న కె.కె.రాజు



తిరుమల / తిరుపతి : నెడ్ క్యాప్ చైర్మన్ & విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం కలియుగ వైకుంఠనాథుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం పొందారు.



**విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నియమితులైన జల్లేపల్లి సుభద్రమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు జిల్లా పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖ ఉత్తర నియోజవర్గం 14వ వార్డు కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు.**

# విశాఖ శ్రీ శారదాపీఠంలో చండీయాగం

- కొనసాగుతున్న నవరాత్రి వేడుకలు - మహేశ్వరి అవతారంలో దర్శనమిచ్చిన రాజశ్యామల అమ్మవారు





విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు వేడుకగా కొనసాగుతున్నాయి. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు శుక్రవారం మహేశ్వరి అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మహేశ్వరి అవతారానికి పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర స్వామి, శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి హారతులిచ్చి పూజలు చేసారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లోక కళ్యాణార్ధం విశాఖ శ్రీ శారదాపీఠం శత చండీయాగాన్ని చేపట్టింది. 15 మంది రుత్విక్కులు ఈ యాగంలో భాగస్వామ్యులయ్యారు. చండికా దేవి విశిష్టతను స్తుతిస్తూ 13 అధ్యాయాలను పారాయణ చేస్తున్నారు. మహా కాళికాదేవి, మహాలక్ష్మి, మహా సరస్వతి విశిష్టతను సంస్కృతంలో పారాయణ చేస్తున్నారు.

చండీయాగంలో 13 రకాల సుగంధద్రవ్యాలతో హోమాలను నిర్వహిస్తున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన చండీయాగం శాస్త్రోక్తంగా సాగుతోంది. యాగంలో భాగస్వామ్యులైన పండితులకు పీఠాధిపతులు దీక్షా వస్త్రాలను అందించి దీక్షా ధారణ చేసారు.

# జిమ్సర్ ఆస్పత్రిలో ఇఎన్‌టి సర్జన్ల సమావేశం





సాగర్‌నగర్ : కోస్తా ఆంధ్ర ఇ.ఎన్.టి శస్త్ర నిపుణుల దక్షిణ మండల సమా వేశాలు శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం లోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్)లో ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వ ఇ.ఎన్.టి అస్పత్రి, జిమ్సర్ ఇ.ఎన్.టి విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమావేశాలను ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన 680 మంది ఇ.ఎన్.టి వైద్యులు ప్రత్యక్షంగా, వర్చ్యువల్ విధానంలో ఈ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ హజరై సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకోవాలని, వైద్యులు పరిశోధనలపై దృష్టి నిలపాలని సూచించారు.

కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ సి.వి.రావు, దక్షిణ భారత అధ్యక్షుడు డాక్టర్ బి.శ్రీరామ మూర్తి, ఇ.ఎన్.టి సర్జికల్ సంఘం ఛైర్మన్ డాక్టర్ టి.కృష్ణకిషోర్, నిర్వహక కార్యదర్శి డాక్టర్ సూర్యప్రకాష్, కన్వీనర్ డాక్టర్ ఎస్.కె.ఇ. అప్పారావు తదిత రులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com